**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 22 డిసెంబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00


## కువైట్ చేరుకున్న ప్రధాని మోడీ..



ప్రధాని మోడీ కువైట్ చేరుకున్నారు. కువైట్ రాష్ట్ర అమీర్ షేక్ మెషల్ అల్–అహ్మద్ అల్–జాబర్ అల్–సబా ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల పర్యటన కోసం కువైట్ చేరుకున్నారు. 43 సంవత్సరాల్లో భారత ప్రధానమంత్రి కువైట్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. శనివారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రధాని మోడీ బయల్దేరి కువైట్ వెళ్లారు. కువైట్‌లో దిగగానే అక్కడి అధికారులు మోడీకి స్వాగతం పలికారు. అలాగే భారతీయులు కూడా సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమాలను ప్రధాని శ్రద్ధగా తిలకించారు. అనంతరం వారితో ముచ్చటించన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ.. దేశంలోని అగ్ర నాయకులతో పాటు భారతీయులను కలుసుకోనున్నారు. అలాగే భారత కార్మిక శిబిరాన్ని సందర్శించనున్నారు.

## పెద్ద [పేదల ]ఆసుపత్రి లో అపరిశుభ్రత..




**జమ్మికుంట, డిసెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని పెద్దాసుపత్రి లో అపరిశుభ్రత నెలకొంది.జమ్మికుంట మండలం తోపాటు సమీప మండలాల ప్రజలకు వైద్య సేవలు అందించడానికి పట్టణంలో అధునాతన అంగులతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు వున్న పరికరాలతో డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. కానీ నూతన భవనం ప్రక్కనే వున్న పాత భవనం లో అపరిశుభ్రత నెలకొంది.భవనం నిండా పేరుకుపోయిన వ్యర్థాలు,దుమ్ముతో నుండి భరించలేని దుర్గంధం వెదజల్లుతుంది. పైన పటారం లోన లోటారం అన్న చందంగా తయారైంది.కాలం చెల్లిన మందులు,వ్యర్థాలను డంప్ చేస్తున్నారు.ఎలుకలు, పంది కొక్కులు,పిల్లులు,దోమలు స్వైర విహారం చేస్తున్నాయి.ఆ భవనంలోనే హోమియోపతి మందుల పంపిణీ గది వుండటం వలన పరీక్షలు చేసుకున్న రోగులు మందులు తీసుకోవడానికి బయపడుతున్నారు.ఆసుపత్రికి వస్తే ఉన్న రోగం పోవాలి కానీ కొత్త రోగాలు తగులుకునే పరిస్థితి ఏర్పడిందని రోగులు ఆవేదన చెందుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు చొరవ తీసుకుంటున్న ఆసుపత్రి ఇంచార్జి సుపరిండే%శీ%ట్ కు ఈ సమస్యను గమణించకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు,పురుడు పోసుకున్న బాలింతలు, వారి బందువులు బయపడుతున్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బంది కళలగకుండా, కొత్త రోగాలు తగలకుండా పాత భవనం లోని వ్యర్థాలను తొలగించి రోగుల బయందోళను తొలగించి,మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలు,రోగులు అధికారులను కోరుతున్నారు.

## వేములవాడ రాజరాజేశ్వర్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**హుజూరాబాద్,డిసెంబర్21( మన వార్త ప్రతినిధి):**
శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం వేములవాడ ఆలయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ హుజరాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నిండు నూరేళ్లు జన్మించాలని ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవలు అందించాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నారు. ముందుగా ఆలయం బయట జన్మదిన కేక్ కట్ చేసి స్థానికులకు కేకులు స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం లాంగ్ లైవ్ కౌశిక్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పార్టీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి రజిత, నాయకులు కృష్ణమూర్తి, పి లింగారెడ్డి, విగ్నేష్, వర్షిని, మేఘన, దీపిక, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# బెనిఫిట్ షోలు బంద్

## టికెట్ రేట్ల పెంపు అసలే లేదు సీఎం రేవంత్




అసెంబ్లీలో ఈ ఘటనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా బెనిఫిట్ షోలు, సినిమా టిక్కెట్ల ధరలపై కీలక నిర్ణయం తీసుకున్నారు.సంధ్యా థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా స్పందించారు.ఇకపై సినిమా బెనిఫిట్ షోలు ఉండవని, సినిమా ధరలు కూడా పెంచమని అసెంబ్లీలో ప్రకటించారు.సంధ్యా థియేటర్ ఘటనపై అసెంబ్లీలో చర్చకు లేవనెత్తిన సీఎం రేవంత్ రెడ్డి ..అనుమతి లేకున్నా సినీ హీరోలు అక్కడికి వచ్చారు.. వద్దని పోలీసులు వారించినా హీరో అక్కడికి వచ్చారు. సినీ హీరో రావడంతో ఒక్కసారిగా క్రౌడ్ పెరిగింది..వేలసంఖ్యలో అభిమానులు రావడంతో కంట్రోల్ చేయడం కష్టమైందన్నారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయింది. ఆమె కొడుకు గత 20 రోజులుగా కోమాలో ఉన్నాడని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఇకపై సినిమా బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపు ఉండదు.. నేను అధికారంలో ఉన్నంత వరకు అనుమతి ఇవ్వను అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా వాళ్లు వ్యాపారం చేసుకోండి.. ప్రాణాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకోం అని హెచ్చరించారు.ఈ కేసులో ప్రత్యక్ష, పరోక్ష బాధితులపై కేసులు పెట్టాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఘటన సమయంలో తల్లి చనిపోయి, కొడుకు చావు బతుకుల్లో ఉంటే హీరో అల్లు అర్జున్ పట్టించుకోకుండా సినిమా చూసుకుంటూ అక్కడే ఉన్నాడు..చివరికి డీసీపీ వచ్చి అరెస్ట్ చేస్తామని చెబితే అప్పుడు అక్కడినుంచి వెళ్లిపోయాడు. సినిమా థియేటర్ సిబ్బంది హీరో దగ్గరికి పోలీసులను వెళ్లనివ్వలేదు.. 11రోజుల తర్వాత హీరో దగ్గరికి పోలీసులు వెళితే దురుసుగా ప్రవర్తించారు.తల్లి చనిపోయి బాలుడు బ్రెయిన్ డెడ్ అయితే సినిమా వాళ్లు ఎవరూ పరామర్శకువెళ్లలేదని అన్నారు. సినిమావాళ్లు ఇన్సెంటివ్స్ కావాలంటే తీసుకోండి.. ప్రివిలైజ్ కావాలంటే కుదరదు.. ఇకనుంచి టికెట్ ధరల పెంపు, బెనిఫఇట్ షోలకు అనుమతి ఉండదు అన్నారు.

## కారు ఢీకొట్టి వ్యక్తి మృతి



**వీణవంక, డిసెంబర్ 21, (మన వార్త ప్రతినిధి) :**
వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన బండారి చేరాలు (55) అనే వ్యక్తి తన టివిఎస్ ద్విచక్ర వాహనం పై జగ్గయ్య పల్లి నుండి బేతిగల్ కు పోతుండగా టిఎస్ 02 ఎఫ్ 7323 నంబర్ గల కారు డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న చేరాలు ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ చేరాలు మృతి చెందగా మృతుడి భార్య లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.


## నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు



నగరంలో నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని హనుమకొండ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా అన్నారు. హనుమకొండ (సుబేదారి) హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏపీపీ దేవేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు, సైబర్ క్రైమ్ అధికారులతో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీల్లో పలు ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రహదారులపై వాహనాలను తనిఖీ చేసి వాహన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. మైనర్ బాలురు వాహనాలు నడపడం, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు డ్రగ్స్, గంజాయి ఇతర నేరాలు జరుగుతున్నాయని అన్నారు. సరైన పత్రాలు లేని 20 ద్విచక్రవాహనాలు, 6 ఆటోలు సీజ్ చేశామని తెలిపారు. కాలనీ లో అనుమానాస్పదంగా ఎవరైన వ్యక్తులు కనిపిస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, హనుమకొండ, యూనివర్సిటీ ఇన్‌స్పెక్టర్లు సతీష్, రవికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్లు 10మంది, 100 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## జనవరి 2 నుంచి భూధార్ కార్డులు




ధరణి కారణంగా నష్టపోయిన రైతులకు న్యాయం చేసేందుకే భూమాతను తీసుకొస్తున్నామని, జనవరి 2 నుంచి భూభారతి పేరుతో భూధార్ కార్డులు ఇస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.సంక్రాంతి నుంచి రైతు భరోసా అమలు చేస్తామని ప్రకటించారు. నల్గొండ కలెక్టరేట్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇందిరా స్వశక్తి మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు రూ. లక్ష కోట్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామాల్లో మళ్లీ వీఆర్‌వో వ్యవస్థను తీసుకొస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం అయిటిపాములలో మహిళా సంఘాల సభ్యులతో పైలెట్ ప్రాజెక్ట్ కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహిళలు ప్రతి నెల రూ. 3 నుంచి రూ. 4 వేలు అదనపు ఆదాయం పొందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాల్వలను మార్చిలోపు పూర్తిచేసి చెరువులన్నింటినీ నీటితో నింపి మొదటి దశలో 50 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని ఇరిగేషన్ ఆఫీసర్లను ఆదేశించారు. కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణ కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ. 37 కోట్లు మంజూరు చేసిందని, వారం రోజుల్లో మరో రూ.35 కోట్లు విడుదల చేస్తామని చెప్పారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న తెలుగు సినీ డైరెక్టర్ వంశీ పైడిపల్లి



**వేములవాడ, డిసెంబర్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సినీ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కుటుంబ సమేతంగా స్వామివారికి కోడె మొక్కు చెల్లించుకొని, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఆలయ ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేష్ శర్మ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**మఠంపల్లి ఎస్ ఐ పి బాబు**

**హుజూర్ నగర్ డిసెంబర్ 21 మనవార్త**

హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి ఎస్ ఐ పి బాబు మండల కేంద్రంలోనీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఎస్ ఐ పి బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులు గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో స్కూల్లోకళాశాలలో చదువుకునే విద్యార్థులు యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు బ్యాంక్ ఖాతా ఏ టి ఎమ్ కార్డ్ వివరాలు, ఓ టి పీ వివరాలు ఇతరులకు తెలపవద్దు ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారుఅలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీ పీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమం నందు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి పోలీస్ సిబ్బంది, కానిస్టేబుల్ నరసింహారావు, మహమ్మద్ కళాబృందం సిబ్బంది గోపయ్య, గురులింగం చారి నాగార్జున పాల్గొన్నారు

# రాష్ట్రంలో మరో వ్యవసాయ కళాశాల



**హుజూర్‌నగర్ నియోజకవర్గం మఠంపల్లిలో ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం**

**హుజూర్ నగర్ డిసెంబర్ 21 మన వార్త**

రాష్ట్రంలో మరో కొత్త వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అవి సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లిలో కళాశాలను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎనిమిది ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలున్నాయి. ఉమ్మడి జిల్లాల పరంగా నల్గొండ, నిజామాబాద్‌లలో కళాశాలలు లేవు. ఈ రెండు చోట్ల వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇటీవల ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో మఠంపల్లిలో కళాశాల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ కళాశాలకు ఐకార్ నిబంధనల మేరకు 75 ఎకరాల భూమి అవసరం కాగా. 100 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు. భూసేకరణ పూర్తయిన తర్వాత కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉంది

# మెగా హెల్త్ క్యాంప్



**గంభీరావుపేట డిసెంబర్ 21 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండ కేంద్రంలోని ,సోమవారం రోజు నాడు లింగన్నపేట తండా సేవలాల్, జగదాంబ దేవాలయం దగ్గర అఖిల్ మహజన్ , రాజన్న సిరిసిల్ల ఎస్పీ ఆదేశాలతో మెగా మెడికల్ క్యాంప్, నిర్వహించబడుతుందని, మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిష్ణాతులైన వైద్య, బృందం వారిచే వైద్యం పొందగలరని, ఉచిత మందులు, రోగ నిర్ధారణ, పరీక్షలు,కార్డియోలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిసియన్, ఆప్తలమలోజిస్ట్, పీడియట్రిషియన్ మరియు గైనకాలజిస్ట్ వంటి నిపుణుల బృందం విచేస్తున్నందున మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ తెలిపారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాసంలో ఘనంగా శ్రీ అయ్యప్ప మహాపడి పూజ



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 21 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** బోయిన్ పల్లి లోని మల్కాజ్గిరి ఎమ్మెల్యే నివాసంలో అయ్యప్ప పూజ నిర్వహించారు, మర్రి రాజశేఖర్ రెడ్డి తనయుడు మర్రి దీరన్ రెడ్డి మొదటి సారి అయ్యప్ప దీక్ష చేపట్టి, అయ్యప్ప పడి పూజను నిర్వహించిన సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి వారి సతీమణి మర్రి మమతా రెడ్డి దగ్గరుండి అయ్యప్ప పూజ ఏర్పాట్లనుసమీక్షించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములు భారీగా విచ్చేసి శ్రీ అయ్యప్ప పల్లకి సేవలోపాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప భక్తులను ఉద్దేశించిమాట్లాడుతూ. తన నివాసంలో అయ్యప్ప స్వామి పూజ నిర్వహించడం చాలా సంతోషాన్నికలిగిస్తుందని, అయ్యప్ప స్వాములు ఎంతో నిష్టగా మండల దీక్ష చేపట్టి చలికాలంలో కూడాబ్రహ్మమూహూర్తంలో నిద్రలేచి చన్నీళ్ళ స్నానం ఆచరించి ఉదయాన్నే పూజ చేయడం, కాళ్ళకు చెప్పులు లేకుండా ఉండడం వంటి కష్టమైన దీక్షను అయ్యప్పలు ఎంతో ఇష్టంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించడం, ముఖ్యంగా యువత అధికంగా అయ్యప్ప దీక్షలు చేపట్టడం శుభపరిణామమని, ఆధ్యాత్మికత తోనే మనిషికి ఆరోగ్యం మనశ్శాంతి లభిస్తాయని అన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అభిమానం చాటుకున్న వట్టెంలా గ్రామానికి చెందిన మొగిలి శ్రీకాంత్



**వేములవాడ, డిసెంబర్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా తెలంగాణ కు చెందిన వేములవాడ పట్టణ వట్టెంలా గ్రామానికి చెందిన తన వీర అభిమాని అయినా మొగిలి శ్రీకాంత్ కోతులకు తినుబండారాలను అందించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచడం జరిగింది, వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు సంబరాలు చేసుకోవడం జరిగింది,ఇంకా ఇలాంటి సేవ కార్యక్రమాలు చెయ్యాలని కోరుకుంటున్నారు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన సుతారి శ్రీనివాసరావు



**హుజూర్ నగర్ డిసెంబర్ 21 మనవార్త**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనపాటి రాధారెడ్డి చేతుల మీదుగా ప్రజానాయకుడు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు విద్యా,వైద్యం అందించడంలో తండ్రిని మించిన తనయుడిగా నిలిచారని వైయస్ ఆర్ ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో షేక్ నాగుల మేర మోర్తాల నాగిరెడ్డి కస్తాల కృష్ణయ్య గండు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాల,ఫుడ్ ఫెస్టివల్ పార్టీ ఘనంగా నిర్వహించారు



**గంభీరావుపేట డిసెంబర్ 21 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎం పి పి ఎస్ ప్రాథమిక పాఠశాలలో, శనివారం రోజు ప్రధానోపాధ్యాయురాలు బి చంద్రకళ ఆధ్వర్యంలో, ఫుడ్ ఫెస్టివల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. దాదాపు 150 రకాల ఆహార పదార్థాలు, స్వయంగా పిల్లలేవండి వంటకాలను ప్రదర్శించారు. తల్లిదండ్రులు విద్యార్థులను ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాలు వండి పెట్టాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యమైన ఫుడ్డు తింటే పిల్లలు ఆరోగ్యం బాగుంటుందని చెప్పుకొచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, జడ్ పీ హ ఎస్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు, బి చంద్రకళ, ఉపాధ్యాయులు, సుజాత, రాజు, రమ్య, స్వరూప, వీణ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఈటల రాజేందర్



**మేడ్చల్ జిల్లా డిసెంబర్ 21 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :సికింద్రాబాద్, కాచిగూడ,నాంపల్లి రైల్వే స్టేషన్ లలో ప్రయాణికుల తాకిడి ఎక్కువ అవ్వటం వలన రాకపోకలకు ఇబ్బంది అవుతుంది, కాబట్టి నరేంద్ర మోడీ చర్లపల్లి లో గొప్ప రైల్వే స్టేషన్ నిర్మాణం కావాలని,ఈ ప్రాంతాన్ని ఎంచుకొని రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోయినా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో 500 కోట్ల రూపాయలతో చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని చేశారు. వారం రోజులుగా మా నాయకత్వం అంతా కూడా రైల్వే అధికారులతో,రాష్ట్ర ప్రభుత్వంతో సమీక్షించి ఇక్కడ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాము. డిసెంబర్ 28వ తారీఖు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఈ రైల్వే స్టేషన్ ని తెలంగాణ ప్రజలకు అంకితం చేయబోతున్న సందర్భంగా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత లేదని పార్లమెంట్ సాక్షిగా నరేంద్ర మోడీ వంద కారణాలు చెప్పారు. అంబేద్కర్ ని అవమానపరిచింది, ఓడగొట్టడానికి ప్రయత్నించింది,వారిని బయటకు పంపించింది కాంగ్రెస్ పార్టీ. అంబేద్కర్ ప్రవచించిన సామాజిక న్యాయాన్ని వ్యతిరేకించి, అనగారిన వర్గాలకు,జాతులకు రిజర్వేషన్ ఇస్తే వ్యతిరేకించిన మీరు అంబేద్కర్ పేరు చెప్పుకోవడానికి ఒక్క శాతం కూడా అర్హత లేదు. దొంగే దొంగ అన్నట్లుగా కొంగ జపం చేసే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవ చరిత్ర దేశ ప్రజానీకానికి తెలుస్తుంది కాబట్టి దాన్ని తట్టుకోలేక కావాలనే పార్లమెంటు ముందే రాహుల్ గాంధీ బిజెపి ఎంపీలపై దాడి చేశారు. పార్లమెంట్ సాక్షిగా దీన్ని తీవ్రంగా ఖండించాం.

## ములుగు జిల్లా ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ మనిటరింగ్ కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు కు ఘనంగా సన్మానం



**ములుగు డిసెంబర్ 21 మానవార్త**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం చింతగూడెం గ్రామానికి చెందిన నేతకానీ బిడ్డా ములుగు జిల్లా ఎస్సి,ఎస్టీ, అట్రాసిటీ మానేటరింగ్ కమిటీ మెంబెర్ గా నియమితులైన సునార్కని రాంబాబు ని నేతకానీ కుల సంఘ జాతీయ అధ్యక్షులు గోమాస శ్రీనివాస్,పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు బోర్లాకుంట వెంకటేష్ నేత, రాష్ట్ర నేతకానీ కులసంఘం అధ్యక్షులు యాస్కూరి రాజమల్లు,ప్రొఫెసర్ జాడి ముసలయ్య,స్టిరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య,ములుగు జిల్లా నేతకానీ కుల సంఘ అధ్యక్షులు జాడి రాంబాబు ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడు నేతకానీ జాతి నుండి ములుగు జిల్లా ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ మానేటరింగ్ కమిటీ మెంబెర్ గా మన నేతకానీ కుల సంఘం నుండి నియమితులు అవ్వడం చాలా గర్వకారణం అని నేతకానీ కుల అభివృద్ధి కై ప్రతిక్షణం గళం విప్పాలని సూసించి, ఇంకా ముందు ముందు మరెన్నో పదవులు పొందిలాని కోరారు. రాంబాబు కు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క కు ధన్యవాదములు తెలియజేసారు. నేతకానీ బిడ్డలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది,మన హక్కులకై ప్రతి క్షణం పోరాడి ముందుకు వెళాళ్ళని సూచించారు. ఈ కార్యక్రమం నేతకానీ కుల సంఘ జాతీయ కార్యదర్శి సునార్కని నారాయణ,సీనియర్ నాయకులు సునార్కని బక్కయ్య,నేతకానీ కుల సంఘ రాష్ట్ర యూత్ అధ్యక్షులు రాజకుమార్,రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్రబాబు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వాళ్లకి అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత లేదు..



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 21 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ. పార్లమెంట్ సాక్షిగా నరేంద్ర మోడీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత లేదని 100 కారణాలు చెప్పారు. అంబేద్కర్ ని అవమానపరిచింది, ఓడగొట్టడానికి ప్రయత్నించింది,వారిని బయటకు పంపించింది మీరు. అంబేద్కర్ ప్రవచించిన సామాజిక న్యాయాన్ని వ్యతిరేకించి, అనగారిన వర్గాలకు, జాతులకు రిజర్వేషన్ ఇస్తే వ్యతిరేకించిన మీరు అంబేద్కర్ పేరు చెప్పుకోవడానికి ఒక్క శాతం కూడా అర్హత లేదు. దొంగే దొంగ అన్నట్లుగా కొంగ జపం చేసే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవ చరిత్ర దేశ ప్రజానీకానికి తెలుస్తుంది కాబట్టి దాన్ని తట్టుకోలేక కావాలనే పార్లమెంటు ముందే రాహుల్ గాంధీ బిజెపి ఎంపీలపై దాడి చేశారు. పార్లమెంట్ సాక్షిగా దీన్ని తీవ్రంగా ఖండించాం.

## రాజన్న ఆలయ ఉద్యోగి పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించిన ఆలయ ఉద్యోగుల సంఘం



**వేములవాడ, డిసెంబర్ 21 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కే. శ్రీనివాస్ రెడ్డి పదవి విరమణ గావించిన సందర్భముగా ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కే. శ్రీనివాస్ రెడ్డిని ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ మరియు ఆలయ ఈ రాజేష్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ జయకుమారి మరియు పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్లు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## వాణి నికేతన్ హై స్కూల్ లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**ఇల్లంతకుంట డిసెంబర్: 21 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణికేతన్ హై స్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు 1729 ఆకృతిలో,గణిత చిహ్నాల ఆకృతిలో ఉండడం ఆకట్టుకుంది.అనంతరం విద్యార్థులకు గణితంపై క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో గణితం విడదీయరాని బంధం ఏర్పరచుకుందన్నారు.విద్యార్థులు గణితంలోని మెలకువలను నేర్చుకోవడం ద్వారా సులభంగా గణితం అవగతం అవుతుందన్నారు.ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి,గణిత ఉపాధ్యాయులు రాజు,రమేష్,రాజు,సుమంగళి,ఉష,స్వాతి,షమీమా,మౌనిక లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## గజ్వేల్ పట్టణంలో RAF రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్



**–శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా ఫ్లాగ్ మార్చ్...**

**గజ్వేల్ డిసెంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మరియు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ సమస్య యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. పోలీస్ కమిషనర్ మేడం గారి ఆదేశానుసారం ఈరోజు గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి నిర్వహించడం ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు.గజ్వేల్ పోలీస్ స్టేషన్ నుండి ఇందిరా పార్క్ చౌరస్తా, కోట మైసమ్మ, పిడిచేడు రోడ్, గవర్నమెంట్ హాస్పిటల్ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ ఎస్ఐలు యాదవ రెడ్డి, శంకర్, ఆర్ఏఎఫ్ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది 84 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

## మైనారిటీ బాలికల పాఠశాలలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్21 (మనవార్త )** జమ్మికుంట శ్రీనివాస రామాంజనేయుల జన్మదిన రోజున పురస్కరించుకొని రాష్ట్రీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకునే కార్యక్రమాన్ని ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాల విద్యార్థులు శనివారం రోజున ముందస్తుగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు గణిత శాస్త్ర నైపుణ్యాన్ని ప్రధానోపాధ్యాయురాలు నదియా, కు ప్రదర్శించి వాటిపై వివరణలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నైపుణ్యాన్ని చాటుకున్న విద్యార్థులను ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ప్రిన్సిపల్ నదియా, కోఆర్డినేటర్ శ్రీవాణి, అశ్విని, గణిత ఉపాధ్యాయురాలు లావణ్య, మరియు సుస్మిత, హేమలత, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న బెంద్రం



**ఇల్లంతకుంట డిసెంబర్: 21 (మన వార్త ప్రతినిధి బొంగొని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన చుక్క అంజవ్వ–కొమురయ్య కూతురు రజిత–ప్రశాంత్,వివాహనికి శనివారం10 వేల రూపాయల విలువగల టేకు మంచాలను బీ.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి అందజేశారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకి ఎల్లప్పుడూ సహాయం అందజేస్తామన్నారు.ఈ సహాయ సేవ శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవ ప్రతినిధులు బోయిని రంజిత్,పిట్టల అశ్విని,జనగం మాధురి,కొలనూరి ముత్తక్క,కర్ల అరుణ్,లక్ష్మణ్,సందవేని శేఖర్,నక్క రవి,గజ్జల శ్రీనివాస్,కొమురయ్య,అంజలి,తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

## సిపిఎం నూతన జిల్లా కార్యదర్శి మచ్చ కు అభినందనలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం మూడవ జిల్లా మహాసభలో నూతన జిల్లా కార్యదర్శిగా మచ్చా వెంకటేశ్వర్లు ఎంపిక కావడం హర్షనీయమని ఆయనకు ప్రత్యేక అభినందనలు గాని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ తెలిపారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కొరకు పార్టీ ఆధ్వర్యంలో ఉధృత పోరాటాల నిర్వహించేందుకు నూతన కార్యవర్గం నూతన కమిటీ పూనుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు జరుగుతున్నాయని పాలకులు ఎన్నికలప్పుడు ఇచ్చే హామీలను తుంగలో తొక్కుతూ ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి జిల్లా అంటే ఉద్యమాల చరిత గల గడ్డ అని వాటిని పునర్నిర్మితం చేసి పేద ప్రజల పక్షాన సిపిఎం గొంతుక కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిఎస్పీ రిలే నిరాహార దీక్షలు తాహసిల్దార్ పూర్తి హామీతో దీక్షలు విరమణ



**వెంకటాపురం డిసెంబర్ 21 మనవార్త** గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు సర్వే నెంబరు 27 లో 30 సంవత్సరాలుగా సాగుచేస్తున్న భూమికోసం గత ఆరు రోజుల నుండి వెంకటాపురం మండల తాహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలుచేపట్టటం జరిగింది. శనివారం వెంకటాపురం తాహసిల్దారు ఆదివాసీల రిలే నిరాహార దీక్షలకు విచ్చేసి కొమురం భీం కాలనీ ఆదివాసీలకు 2 జనవరి 2025 నా పూర్తి సర్వే చేసి మీ భూమి మీకే అప్పగిస్తానని వెంకటాపురం తాసిల్దారు హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించడం జరిగింది.ఈ సందర్భంగా జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములపై సర్వహక్కులు ఆదివాసీలకే ఉంటాయని ఆయన అన్నారు.కొమరం భీం కాలనీ ఆదివాసీలు గత 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమిని గిరిజనేతరులకి ఇవ్వాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.నిరుపేదలైన ఆదివాసీలకు ఏజెన్సీలో సాగు చేసుకొనే హక్కులు లేవా అని అయన ప్రశ్నించారు.వెంకటాపురం మండల తాహసిల్దారు హామీతో దీక్షలను విరమిస్తున్నమని,లేని పక్షంలో మరల ఇదే సమస్యపై రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని అన్నారు.ఆదివాసీల కోసం అమర్ నిరాహార దీక్ష కూడా సిద్ధమని ఆయన హెచ్చరించారు.వెంకటాపురం మండల టౌన్ లో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములలో గిరిజనేతర్లు అక్రమ బవులంతస్తులు నిర్వహిస్తున్నారని అయన అన్నారు.అక్రమ భవనం నిర్మిస్తున్న గిరిజనేతరులపై క్రిమినల్ కేసులు,145 సెక్షన్ నమోదు చేయాలని అని ఈ సందర్భంగా కోరారు.రిలే నిరాహార దీక్షలు విరమణ కుమద్దతుగా ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి,ఏఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్,జిఎస్పి ములుగు జిల్లా కమిటీ కోమ రంబీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మొదటి శాసన సభ్యుడిగా మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 21 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**మల్కాజిగిరి మరియు ఉప్పల్ నియోజకవర్గం రేషన్ డీలర్లు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర శాసనసభలో రేషన్ డీలర్ల సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సంబంధిత శాఖ మంత్రి సానుకూలంగా స్పందించేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి నియోజకవర్గంలో వందకు పైగా రేషన్ షాపులు ఉన్నాయని, రేషన్ డీలర్ల కుటుంబాలకు వారికి ప్రభుత్వం నుండి అందుతున్న కమిషనే జీవనాధారమనీ, వారి కష్ట నష్టాలను సమస్యలను ఇంత క్లుప్తంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మొదటి శాసన సభ్యుడిగా ఎమ్మెల్యేను రేషన్ డీలర్లు అభివర్ణించారు. అన్ని వర్గాల సమస్యల పై చురుకుగా స్పందిస్తూ భాధ్యతగా కృషిగా చట్టసభల ద్వారా ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం, తన నియోజకవర్గ ప్రజలకు ప్రతి రోజూ అందుబాటులో ఉండడం ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సేవలందించడమే కాకుండా.అరుంధతి హాస్పిటల్ ద్వారా రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న ఎంతో మంది పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలందిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి లాంటి వారు ప్రజాక్షేత్రంలో ఉండడం మల్కాజిగిరి ప్రజలు చేసుకున్న అదృష్టమని రేషన్ డీలర్లు అన్నారు.రేషన్ డీలర్లు సమాజానికి తమవంతు సేవ చేస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని గతంలో తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో చెప్పానని,దానికి అనుగుణంగానే అసెంబ్లీలో వారి సమస్యల పై పూర్తి అవగాహనతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమారెడ్డి సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరచిన విధంగా రేషన్ డీలర్లకు అధనగా ఇస్తానన్న అయిదువేల రూపాయలను కూడా అందిస్తే రేషన్ డీలర్ల కుటుంబాలకు కొంతమేరకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని ప్రభుత్వం ఈ విషయం పై దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల సంతోష్ కుమార్,ఠాకూర్ రమేష్,అశుతోష్, కృష్ణ,మధు,బాల్ రెడ్డి, రాహుల్,సంజీవ రావు, శివ కుమార్,సత్తి, రామచందర్, కృష్ణ, సూరం శంకర్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**–విద్యార్థులు యువత మత్తు పదార్థాల వైపు వెళ్లొద్దు జీవితం నాశనం చేసుకోవద్దు...**
**–మత్తుకు అలవాటు పడిన వారి జీవితాలు నాశనమై చనిపోయిన వారు చాలామంది ఉన్నారు...**
**–గంజాయి ఇతర మత్తుపదార్థాలతో క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ...**
**–సరదా గురించి జీవితాలు నాశనం చేసుకోవద్దు...**

**గజ్వేల్ డిసెంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ గోపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా గజ్వేల్ సిఐ సైదా, మోటివేషన్ స్పీకర్ నళిని, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ, మత్తు పదార్థాలను వ్యతిరేకిద్దాం బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న విద్యార్థులు వారి భవిష్యత్తుని వ్యసనాల పేరిట నాశనం చేసుకుంటున్నరని అన్నారు. ఇలాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్యార్థులు ఉన్నత శిఖరాలు తమ చదువులు కొనసాగించాలని, వారి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు, మత్తు పదార్థాల పేరిట వ్యాపారాలు చేసే వారిపై , దాన్ని తీసుకున్న విద్యార్థులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోబడతయని సిఐ సైదా అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో డ్రగ్స్ వినియోగ విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టాలి. మాదకద్రవ్యాల వినియోగం పై ప్రాథమిక నివారణ చాలా ముఖ్యమని, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో, మరియు పదార్థ వినియోగాన్ని నిరోధించడంలో పాఠశాల సిబ్బంది మరియు సంఘాలు ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. పిల్లలను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుండి దూరం చేయడానికి మరియు పాఠశాలలు, విద్యా మరియు పిల్లల సంరక్షణ సంస్థల పరిసర ప్రాంతాలలో సమయానుకూలమైన చర్యల ద్వారా మాదకద్రవ్యాల విక్రయాలను నివారించాలని అన్నారు. పిల్లలు మత్తు పదార్థాలుగా ఉపయోగించే ఔషధ మందులు, పదార్థాలు మరియు ఇతర రకాల వస్తువులు విద్యా సంస్థల్లో చేరకుండా నిరోధించాలన్నారు, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల అమ్మకాలు నిషేధించబడటం మరియు పాఠశాలలు,విద్యా సంస్థలలో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి మరింత అప్రమత్తంగా ఉండేలా విద్యార్థులను చైతన్యపరచాలి అన్నారు, డ్రగ్స్ మరియు మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క ముప్పును అరికట్టలాన్నారు, మాదకద్రవ్యాలు మరియు ఆల్కహాల్ వినియోగం సమస్యల నుండి విద్యార్థులను రక్షించుకునే బాధ్యత మన అందరిపై వుందన్నారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్ టీచర్స్, వైస్ ప్రెసిడెంట్ వినోద్, జనరల్ సెక్రెటరీ కరుణాకర్, కోశాధికారి స్వామి, సెక్రెటరీ వెంకట్, విజయ్,నరేష్ ,సుధాకర్ సభ్యులు రవి. సాయిబాబా, లక్ష్మణ్ ,విజయ్ రాజు, కోటేష్ ,అశోక్ , తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన సిద్దిపేట జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలు



**గజ్వేల్ డిసెంబర్ 21(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ బాలుర పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని నెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రంజిత్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో బాలికల విభాగంలో, బాలురు విభాగంలో సుమారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో ప్రథమ స్థానం గజ్వేల్ రూరల్, ద్వితీయ స్థానం తొగుట మండలం, తృతీయ స్థానం దుబ్బాక, నాలుగవ స్థానం మిడిదొడ్డి. బాలుర విభాగంలో ప్రథమ స్థానం గజ్వేల్ రూరల్, ద్వితీయ స్థానం రాయపోల్ మండలం, తృతీయ స్థానం గజ్వేల్ అర్బన్ ,నాలుగవ స్థానం సిద్దిపేట రూరల్ విజేతలుగా నిలిచాయ. ఈ కార్యక్రమానికి గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, స్థానిక కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్. విజయరేఖ ఎస్జిఎఫ్ మండల సెక్రెటరీ భవాని , మరియు %దీ%. శ్రీకాంత్ గౌడ్, %చీ%. గోవర్ధన్ రెడ్డి, ప్రశాంత్ , కనకయ్య, నరేష్, భాను కుమార్, వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## చంచల్ గూడ జైల్ ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్



**డిసెంబర్ 21 మన వార్త ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు అనగా 21 డిసెంబర్ 2024 చెంచల్ గూడా కేంద్ర కారాగారం నీ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బోజన నాణ్యతని మరియు వంటగది ని వంటకి వినయోగించే బియ్యంతో పాటు నిత్య అవసర సరకులను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న వసతులని అధికారులను అడిగి తెలుసుకునారూ. మెనూ ప్రకారం భోజనంవడ్డీ ఇస్తున్నారా లేదా అని తెలుసుకుని వస్తువుల నాణ్యతని పరిశీలించడం జరిగింది .ప్రతి రోజు వండినా ఆహారాని ఖైధీ లకు,వడ్డించే ముందు ఎవరు తింటున్నారు అని అడిగి తెలుసుకునారు. అలాగే కారాగారం లో ఉన్నటువంటి ఖైదీలు తయారుచేసిన వస్తులను పర్శీలించారు.ఖైదీల ఆరోగ్యాని సంబంధిచిన విషయాలని డాక్టర్లతో అడిగి తెలుసుకొని వారికి అందుతున్నా వైద్య సదుపాయాల తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వి.ఆనంద్ ,జి.గోవర్ధన్ రెడ్డి,ఆర్.శారద పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ నుండి ముస్లిం సోదరులకు అంతిమయాత్ర వాహనం



**డిసెంబర్ 21 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణం లో మున్సిపాలిటీకి ఏడ్మా సత్యం చైర్మన్ అయిన తర్వాత రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చింది అవార్డు వచ్చింది అలాగే ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపించిన ఘనత మున్సిపల్ చైర్మన్ హెడ్మాసత్యం అని ఆయన ఖుషి వల్ల ముస్లిం సోదరులు ఎవరైనా చనిపోతే శశాన్న వాటికకు వెళ్లడానికి అంతిమయాత్ర వాహనాన్ని ఈరోజు కల్వకుర్తి మున్సిపాలిటీ నుండి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా10వ వార్డ్ కౌన్సిలర్ తాహెర్ అలీ మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కల్వకుర్తి మున్సిపాలిటీని అభివృద్ధి పథకంలో తీసుకెళ్లడమే కాక ఆయన నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయించడం జరిగిందని అలాంటి గొప్ప వ్యక్తి కల్వకుర్తి మున్సిపాలిటీ నుండి ముస్లిమ్స్ సోదరుల కోసం అంతిమయాత్ర వాహనం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని ముస్లిం మైనార్టీ ల తరుపునుండి మున్సిపల్ చైర్మన్ సత్యంకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ



**కమలాపూర్ డిసెంబర్ 21 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**
హుజరాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కమలాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు అభిమానులు కౌశిక్ రెడ్డి 40వ జన్మదినాన్ని పురస్కరించుకొని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ యూత్ నాయకులు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల నాయకులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా చైర్మన్ ఎడ్మ సత్యం



**డిసెంబర్ 21 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మున్సిపాలిటీ లో ఎడ్మ సత్యం చైర్మన్ అయిన నాటి నుండి కల్వకుర్తి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ఎంతో శ్రమిస్తున్న మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యంకల్వకుర్తి పట్టణంలోని ఉదయం 7వ వార్డులో డ్రైనేజీ పనుల లోని నాణ్యతను పర్యవేక్షించడంజరిగింది.మున్సిపాలిటీ చైర్మన్ యడ్మ సత్యం అనంతరం మున్సిపాలిటీ కార్మికుడు పోలే నిరంజన్ కొన్ని రోజుల క్రితం ప్రమాదానికి గురి కావడంతో వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య క్షేమాలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం చాకలి పవన్ అమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి యొక్క ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఓదార్చారు మున్సిపల్ యడ్మ సత్యం వెంట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాహెద్,కనుక సత్యనారాయణ సయ్యద్ సాదిక్, పంబళ్ల చంద్రశేఖర్, చింత రవి, బండి నారాయణమూర్తి, గోపాల్ ఎడ్ల నరేష్, సామ బాలకృష్ణ, ఎడ్ల శివ, రుద్రాక్ష ఆంజనేయులు , మరియు కాలనీవాసులు ఉన్నారు.

## హనుమాన్ దేవాలయంలో అయ్యప్పస్వాములతో పూజలు



**డిసెంబర్ 21 మన వార్త ప్రతినిధి.**
కర్తాల్ మండల ప్రజల కోసం ప్రత్యేక పూజలు చేసిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా,మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ లు ముద్విన్, కడ్తాల గ్రామాలు ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్నాయి. ముద్విన్ గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో డిసిసిబి డైరెక్టర్ కడ్తాల మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయకులు కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అదేవిధంగా కడ్తాల్ గ్రామంలో జరిగిన అయ్యప్ప స్వామి ఇరుముడి మహా పూజలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.రెండు గ్రామాలు అయ్యప్ప, హనుమాన్ నామస్మరణతో మార్మోగాయి.. అనంతరం గంప వెంకటేష్ గుప్తా, జరుపుల దశరథ్ నాయక్ ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, నాయకులు శివగారి నరసింహ, గురుస్వామి, గుడ్ల సురేష్, గురు స్వామి బుడ్డోని శ్రీకాంత్ స్వామి, కోటిగాని భరత్ కన్య స్వామి, కంబాలపల్లి అంజి, కోటిగాని అశోక్, బుడోని నరసింహ, రవి పెంటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ అంజి, కొప్పు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ లో ఇంటర్నేషనల్ ధ్యాన దినోత్సవం



**హసన్ పర్తి డిసెంబర్21(మనవార్తప్రతినిధి కొడిపాకశ్రీకాంత్)**: శని వారం ఇంటర్నేషనల్ ధ్యాన దినోత్సవ సందర్భంగా కిట్స్ వాకర్స్ సభ్యులు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్ల దుర్గారామ్ మాట్లాడుతూ ధ్యానం అనేది మనిషి శరీరానికి చాలా అవసరమని, ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని, ప్రతి రోజు ధ్యానం చేయడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, కోశాధికారి గూడూరు లక్ష్మి నారాయణ, కాలే యుదగిరి, బోడ యుగంధర్, గుండమీది విజయ్ మోహన్, వల్లాల శ్రీకాంత్, వేల్పుల తిరుపతి, ఉపాధ్యాయులు గణేష్, గంగినేని రవికుమార్, మసున కుమారస్వామి, గుండమీది భాస్కర్, జైవీర్ రావు, నాగారాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రలను సందర్శించిన డిఎంఎచ్ఓ గోపాలరావు



**వాజేడు డిసెంబర్ 11 మనవార్త**
ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు వాజేడు వాజేడు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించడం జరిగింది.వైద్యాధికారుల ఫీల్డ్ స్టాఫ్, ఆశా కార్యకర్తలతో ప్రోగ్రామ్స్ మీద రివ్వు మీటింగ్ నిర్వహించడం జరిగింది.అన్ని ప్రోగ్రామ్స్ ఎక్కువ పర్సంటేజ్ తీసుకురావాలని వైద్య సిబ్బందికి,ఆశ కార్యకర్తలకి ఆదేశించడం జరిగింది.వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల్లో డెలివరీ అయిన బాలింతలను పరీక్షించడం జరిగింది.ఫార్మసీ రూము ల్యాబ్ని తనిఖీ చేయడం జరిగింది.ఎక్రే రూమ్ వ్యాక్సిన్ రూమ్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, శీతాకాలంలో వచ్చే దగ్గు, జలుబు,ఆస్మా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చలికాలం సెట్టర్స్ ఒంటినిండా దుస్తులు వాడాలని తెలియపరచడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్యా కేంద్రాలకు మొట్టమొదటగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వైద్య అధికారులు, వైద్య సిబ్బంది బొకే అందించి,శాలువాతో సన్మానించడం జరిగింది.ఆశా కార్యకర్తలు జిల్లా అధికారికి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మనోహర్,హెల్త్ ఎద్యుకేటర్ సంపత్, వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్,మధుకర్,యెహిత, గ్యానస,హెల్త్ సూపర్వైజర్స్ వెంకటరమణ, కోటిరెడ్డి, ఏఎన్ఎం నాగేంద్ర కుమారి,సత్య నాగవేణి,లలితకుమారి, రాజేశ్వరి,ఛాయదేవి,కన్యాకుమారి,వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సులు,ఎల్ టి ఫార్మ సిస్టర్స్,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పెంచిన మెస్ చార్జీలను జిల్లా లో అమలు చేయడం లేదు..



**–బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు...**
**కరీంనగర్,డిసెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**
పెంచిన మెస్ చార్జీలను జిల్లా లో అమలు చేయడం లేదని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల విద్యార్థుల మెస్ చార్జిలను నలభై శాతం పెంచారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ మెస్ చార్జీలను పెంచడం జరిగింది, బీసీ సంక్షేమ వసతి గృహాలతో పాటుగా ఇతర సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థులకు కూడా పెంచడం జరిగింది. ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలకు అనుగుణంగా మెనూ తయారు చేసి విద్యార్థులకు అందించాలని ఆదేశాలు జారీ చేయగా వసతిగృహాల సంరక్షణ అధికారులు, జిల్లా అధికారులు విద్యార్థులకు అందించడం లేదన్నారు. దీనికి కారణం సరైన సిబ్బంది లేదని మరియు విద్యార్థులకు అందించేందుకు సంబంధించిన ఆహార పదార్థాలు, వంట చేయడానికి తగినంత సామాగ్రిలేదని ఇలాంటి సౌకర్యాలు లేకుండా ఎలా మెనూ అమలు చేయాలని వారు ప్రశ్నిస్తూ మెనూ అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి తగినంత సిబ్బందిని మరియు వంట సామాగ్రిలు ఇతర సదుపాయాలను కల్పించాలని బీసీ సంఘాల జేఏసీ పక్షాన ముఖ్య కార్యదర్శిని కోరారు. గత ప్రభుత్వం పెంచని మెస్ చార్జీలను ఈ ప్రభుత్వం పెంచడం అభినందనీయమని, యావత్ బీసీ విద్యార్థులు ఇతర విద్యార్థులు చాలా సంతోషపడుతున్నారన్నారు. కానీ సౌకర్యాలు లేవని ఈ మెనూ అధికారులు అమలు చేయకపోవడం శోచనీయకరం మన్నారు. ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలని కోరుతు బీసీ సంఘాల జేఏసీ తెలపగా సమస్యలపై బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్ సానుకూలంగా స్పందించి మెనూ అమలుకు ఆదేశాలు జారీ చేస్తానని చెయ్యని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే సిబ్బందిని ఇతర సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు,రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల్లో ముగిసిన అథ్లెటిక్ పోటీలుబహుమతులు పంపిణీ చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 21 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సీఎం కప్ 2024లో భాగంగా పాల్వంచ మినీ స్టేడియంలో జరుగుతున్న అథ్లెటిక్స్ టేబుల్ టెన్నిస్ పోటీలు శనివారం ముగిసాయి. విజేతలకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు బహుమతులు అందించగా క్రీడాకారులను కోచ్ మహిధర్ పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,కరీమ్ పాషా, జయప్రకాష్ మరియు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు..




**జమ్మికుంట, డిసెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బీ ఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిత్యం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.ప్రజలకు సేవలు చేయడానికి మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ పోనగంటి సంపత్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్సాని సత్యనారాయణరావు,ములుగు దిలీప్ ,వార్డు కౌన్సిలర్లు గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, జిగురు సదానందం,మాజీ ఫిషరీస్ కరీంనగర్ వైస్ చైర్మన్ ముద్రగణ నవీన్ కుమార్,మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ తో పాటు బీ ఆర్ ఎస్ పార్టీ 30 వార్డుల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల పాఠశాలలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, డిసెంబర్ 21( మన వార్త ప్రతినిధి)**:శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకునే కార్యక్రమాన్ని ఇందిరానగర్ మైనారిటీ బాలికల పాఠశాల ( గర్ల్స్. 1) విద్యార్థులు తేదీ 21 -12 శనివారం రోజున ముందస్తుగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు నదియా అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు గణిత శాస్త్ర నైపుణ్యాన్ని ప్రదర్శించి వాటిగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి నైపుణ్యాన్ని చాటుకున్న విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ప్రిన్సిపల్ నదియా, కోఆర్డినేటర్ శ్రీవాణి, అశ్విని, గణిత ఉపాధ్యాయురాలు లావణ్య, మరియు సుస్మిత, హేమలత, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.

## అతివేగంగా డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైన వ్యక్తి పై కేసు నమోదు..

**జమ్మికుంట, డిసెంబర్ 21( మన వార్త ప్రతినిధి):**
అతి వేగంగా ద్విచక్ర వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం హంటర్ రోడ్ శయంపేటకు చెందిన బాషబోయిన మహేందర్ మరియు అతని భార్య రజిత శుక్రవారం రాత్రి 36 3718 నంబర్ గల ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జమ్మికుంటలోని స్మారక స్తూపం వద్ద 11 7241 నంబర్ గల ద్విచక్ర వాహనంపై కొండపాక గ్రామానికి చెందిన దాట్ల అజయ్ అను వ్యక్తి వేగంగా వచ్చి జమ్మికుంటలోని స్మారక స్తూపం వద్ద దికొట్టగా బాషబోయిన మహేందర్ దంపతులను స్థానికులు 108 ద్వార ఆసుపత్రికి తీసుకెళ్ళారు. తీవ్ర గాయల కరణంగా మెరుగైన చికిత్స కోసం హన్మకొండలో నీ అమృత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం రజిత ఫిర్యాదు మేరకు అజయ్ పై కేసు నామోదు చేసినట్లు సీఐ తెలిపారు.